# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:21.06.2020(ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXXI/48/2020 తేది:16.06.2020

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి జూన్ 11 వ తేదీన ప్రవేశించి జూన్ 12వ తేదీన రాష్ట్రం అంతట విస్తరించాయి.
- రాష్ట్రంలో అన్ని జిల్లాలలో (నారాయణపేట జిల్లా మినహా) 50 నుండి 60 మి.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యింది మరియు రాబోవు ఐదు రోజులలో వర్షాలు పడే సూచనలున్నందున రైతులు వర్షాధారంగా సాగుచేసే పంటలైన సోయాచిక్కుడు, జొన్న, కంది, పెసర, ప్రత్తి మొదలగు పంటలను విత్తుకోవాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- వరి సాగు చేసే పొలాల్లో, తొలకరి వర్షాలను ఉపయోగించుకొని జనుము మరియు జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- పెసర, సోయాచిక్కుడు పంటలలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.
- కంది మరియు ప్రత్తి (1:4 లేదా 1:6), కంది మరియు జొన్న (1:4), కంది మరియు సోయాచిక్కుడు (1:7) పంటలను అంతరపంటలుగా సాగుచేసుకోవాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**
**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 21.06.2020 (Till Sunday morning)**

**BulletinNo.XXXI/48/2020** **Dt:16.06.2020**

During the last three days light to moderate rainfall occurred over different parts of the State. The maximum and minimum temperatures ranged between 30-37°C and 22-29°C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the state during the next five days. The maximum and minimum temperatures are likely to range between 26-36°C and 20-27°C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- Southwest monsoon has entered some parts over Telangana state on 11th June and covered the entire state on 12th June.
- All the districts of the State except Narayanpet District has received cumulative rainfall of more than 50-60 mm. By utilizing the already received and forecasted rainfall for next five days farmers are advised to take-up sowing of Redgram, Cotton, Jowar, Soybean, Greengram etc., as rainfed crops.
- Farmers are advised to raise rice nurseries of long duration varieties wherever sufficient water is available.
- By taking advantage of the present rains, take-up sowing of Sunhemp and Dhaincha as in-situ green manure crop preceding rice. Sow Greengram as catch crop preceding rice depending on the availability of release of water.
- Don’t sow the paddy nurseries using Telangana Sona (RNR 15048) in the month of June.
- Do not sow Cotton and Soybean in light soils under rainfed conditions.
- Sow the Greengram, Soybean after seed treatment with Carbendazim @ 2.5 g and Carbosulfan @ 30 g per kg of seed.
- Take-up sowing of Redgram + Cotton (1:4 or 1:6) ratio and Redgram + Jowar (1:4) ratio and Redgram + Soybean (1:7) ratio as intercrop.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**